ఎల్ఐసిలో 5 శాతం వాటా విక్రయం..!

కేంద్రం ప్రతిపాదనలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసిలో 5 శాతం వాటాల విక్రయానికి కేంద్రం దస్త్రాలను సిద్ధం చేసిందని సమాచారం. ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)లో భాగంగా ఈ వాటాలను అమ్మకానికి పెట్టనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు తెలిపారు. ఎల్ఐసి 632 కోట్ల షేర్లలో ఈ దఫా 31.2 కోట్ల షేర్లను మార్కెట్ శక్తులకు ఆఫర్ చేయనుందని పేరు చెప్పుకోవడానికి ఆసక్తి లేని వ్యక్తులు తెలిపారని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. ఐపిఒకు సంబంధించిన దస్త్రాలను ఈ వారంలోనే సెబీకి సమర్పించనున్నారని వెల్లడించారు. ఇప్పటికే సంప్రదింపులు సాగుతున్నాయని.. మరిన్ని మార్పులు జరుగొచ్చన్నారు. ఎల్ఐసి మిగులు (ఎంబెడెడ్) విలువ రూ.5.4 లక్షల కోట్లుగా అంచనా వేశారన్నారు. కాగా.. ఈక్విటీ షేర్ ధర నిర్ణయం ప్రక్రియలోనే ఉందన్నారు. శుక్రవారం ఎల్ఐసి బోర్డు భేటీ జరగనుందన్నారు. ఈ సమావేశం తర్వాత స్పష్టత రావొచ్చన్నారు. దీనిపై ఎల్ఐసి, ఆర్థిక మంత్రిత్వ శాఖల ప్రతినిధులు స్పందించడానికి నిరాకరించారు. దాదాపుగా రూ.40 లక్షల కోట్ల విలువ చేసే ఆస్తులున్న ఎల్ఐసిలోని వాటాలను చౌకగా మార్కెట్ శక్తులకు కట్టబెడుతున్నారనే విమర్శలు పెరిగాయి. వచ్చే నెల మార్చి ముగింపు నాటికి వాటాల విక్రయాన్ని పూర్తి చేయాలని మోడీ సర్కార్ తలపెట్టింది. ఈ ఇష్యూ ద్వారా దాదాపు రూ.1 లక్ష కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నాలుగూ నామమాత్రమే!

- కౌలు రైతు భరోసా లక్ష మందికే
- వచ్చే బడ్జెట్‌లో టార్గెట్ అంతే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

వచ్చే ఏడాది సైతం కౌలు రైతుల భరోసాకు ప్రభుత్వం ఎగనామం పెట్టాలనే చూస్తోంది. రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ప్రారంభించి మూడేళ్లవుతుండగా లబ్ధిదారుల సంఖ్య లక్ష లోపు కునారిల్లుతోంది. రానున్న ఆర్థిక సంవత్సరంలోనూ అవే లక్ష్యాలను సర్కారు నిర్దేశించుకుంది. గడుస్తున్న ఏడాదిలో 89 వేల కౌల్దార్లకు భరోసా సాయం అందించగా, ఆ టార్గెట్‌ను వచ్చే ఏటా అలాగే కొనసాగించింది. రాష్ట్రంలో లక్షలాదిగా కౌలు రైతులు మట్టిని నమ్ముకొని పంటలు సాగు చేస్తుండగా, నిజంగా భూమిపై శ్రమ చేస్తున్న వాస్తవ సాగుదారులకు భరోసా నామమాత్రపు సంఖ్యలో కూడా అందించకపోవడం కౌలు రైతులకు తీరని వ్యథకు గురి చేస్తోంది. రానున్న 2022-23 బడ్జెట్ కసరత్తులో ప్రభుత్వ పథకాలకు నిధుల ప్రతిపాదనలపై చర్చలు జరుగుతున్నాయి. భూయజమానుల ఆమోదంతో సంబంధం లేకుండా నిజమైన కౌలు రైతులను గుర్తించి రుణాలను, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని ఒక వైపు ఆందోళనలు జరుగుతుండగా, మరో వైపు ప్రభుత్వం కౌల్దార్ల డిమాండ్లను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందిస్తోంది. మొత్తంగా భరోసా కేటాయింపులు రూ.4 కోట్లు మాత్రమే ఎక్కువ చేసింది. మొత్తం భరోసా బడ్జెట్ రూ.7,016 కోట్ల నుండి 7,020 కోట్లుగా చూపింది. వీటిలో పిఎంకిసాన్ నిధులు 3 వేల కోట్లు, రాష్ట్ర నిధులు 4,020 కోట్లు.

విపక్ష

పిఎం కిసాన్‌తో కలిపి రైతు భరోసా సాయం రూ.13,500 జమ చేస్తుండగా, కేంద్రం కౌల్దార్లకు మొత్తానికే మొండిచెయ్య చూపింది. రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కౌలు రైతులను ఆదుకుంటామన్నప్పటికీ, మూడేళ్లలో అత్యల్ప సంఖ్యలోనే లబ్ధి పొందారు. ప్రభుత్వం రాగానే 15 లక్షల మంది కౌలు రైతులకు లబ్ధి అని చెప్పగా 14 లక్షలకు పైగా కౌల్దార్లకు సాయం అందలేదు. స్కీం మొదలైన తొలేదాది 63 వేల మందికి, రెండవ ఏట 69 వేల మందికి, మొన్న మూడవ ఏట 89 వేల మందికి ఏడాదిలో రెండు విడతల్లో జమ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు సమయం పడుతుందన్న వంకతో ల్యాండ్ ఓనర్లకు ఖరీఫ్‌కు ముందు ఇచ్చే తొలి కిస్తుతో కౌలు రైతులకు ఇవ్వట్లేదు. ఓనర్లకు రెండవ కిస్తు వేసేటప్పుడు కౌల్దార్లకు రెండు కిస్తులూ ఒకేసారి వేస్తున్నారు.

రహస్యం

సిసిఆర్‌సి ఆధారంగా కౌలు రైతులకు అందించే భరోసాను సర్కారు అసెంబ్లీలో, బయటా విడిగా చూపించట్లేదు. అటవీ హక్కుల చట్టం కింద గుర్తించిన భూమి సాగుదారులతో (ఆర్ఒఎఫ్ఆర్) కలిపి చూపిస్తోంది. బడ్జెట్ ప్రతిపాదనల్లోనూ అదే పని చేసింది. 2021-22లో ఆర్ఒఎఫ్ఆర్, కౌలు రైతులు కలిపి 1.67 లక్షల మందికి భరోసా జమ చేశామని, 2022-23లో రెండు లక్షల మందికి ఇస్తామన్నారు. పెరిగే లబ్ధిదారుల సంఖ్య 33 వేలు మాత్రమే. అందులో ఆర్ఒఎఫ్ఆర్ ఎంతమందో, సిసిఆర్‌సి రైతులెంతమందో విభజించలేదు. ప్రస్తుతం సిసిఆర్‌సి కార్డులు 4 లక్షలు జారీ చేసి 89 వేల మందికి భరోసా సాయం చేశారు. వచ్చే ఏడాది లబ్ధిదారుల సంఖ్య లక్ష వరకు ఉండొచ్చని ప్రాథమిక అంచనా. సిసిఆర్‌సిల జారీ తగ్గితే అది కూడా ఉండకపోవచ్చంటున్నారు.

మూడేళ్ల భరోసా

సంవత్సరం	లబ్ధి పొందిన కౌలు రైతులు
2019-20	63,027
2020-21	69,276
2021-22	89,877
2022-23 (ప్రతిపాదన)	1,00,000

ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ఎవరి పక్షం?

నిలదీసిన యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

న్యాయమైన పిఆర్‌సిని ఇవ్వాలని కోరినందుకు ఉపాధ్యాయులపై కక్షసాధింపునకు పాల్పడుతోన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ప్రభుత్వ పక్షాన మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ఎవరి పక్షమో చెప్పాలని యుటిఎఫ్ నిలదీసింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల 3, 4, 5 తరగతుల తరలింపు వల్ల, 11వ పిఆర్‌సిపై ప్రభుత్వ ఒప్పందం ఉపాధ్యాయులకు ప్రయోజనమో, నష్టమో బహిరంగ రిఫరెండానికి సిద్ధమా? అని ప్రశ్నించారు. విద్యారంగ సంస్కరణలు ప్రవేశపెట్టి 30 వేల మంది ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పిస్తున్నామంటూ ఉపాధ్యాయులపై ప్రభుత్వం ఆపారమైన ప్రేమ కురిపిస్తుందని, ఉద్యోగులకు ఒక్క శాతం అదనంగా ఫిట్‌మెంట్‌ను కూడా ఎందుకు పెంచలేకపోయిందో చెప్పాలని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వానికి ప్రేమ ఉంటే కనీసం 27 శాతం ఫిట్‌మెంట్ అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మ్యాపింగ్ వల్ల పాఠశాలలు మూతపడవు

ప్రభుత్వం చేపడుతున్న పాఠశాలల మ్యాపింగ్ వల్ల ఒక్క పాఠశాల కూడా మూతపడదని ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన వేతన సవరణలో ఉపాధ్యాయుల అసంతృప్తిని గుర్తించి పరిస్థితులు అనుకూలించాక తప్పకుండా చేస్తానని సిఎం హామీ ఇచ్చారని తెలిపారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులను రెచ్చగొడుతూ విద్యారంగంలో కలుషిత వాతావరణం సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

- రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల ఆందోళన

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనలు చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు చేపట్టిన ఆందోళనలో అంగన్‌వాడీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. నూతన విద్యా విధానం రద్దు చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, బకాయిలు బిల్లులు చెల్లించాలని, పెన్షన్‌తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఒలకు, తహశీల్దార్‌లకు వినతి పత్రాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలు తమకూ వర్తింపజేయాలని కోరారు. అనంతపురం జిల్లాలో అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టి ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతపత్రాలు అందజేశారు. వీరికి సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. కడప జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ అర్బన్, రూరల్ ప్రాజెక్టుల ఎదుట నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం విస్సాకోడేరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నాలో యూనియన్ రాష్ట్ర నాయకురాలు హసీనా పాల్గొని మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి, పిఠాపురం, అడ్డతీగల, కోటనందూరు, పెద్దాపురంలో ధర్నాలు చేసి, అధికారులకు విన తిపత్రాలు అంద జేశారు. పెద్దాపురం, కోటనందూరులో అం గన్‌వాడీలకు మద్దతుగా సిఐటియు నాయకులు నిరసనలో పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఏడు మండలాల్లో ఆందోళనలు చేసి, సిడిపిఒలకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. విజయనగరం జిల్లా పాచిపెంట, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, గుమ్మలక్ష్మీపురం, నెల్లిమర్ల, గంట్యాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఆందోళనలు చేశారు. ప్రకాశం జిల్లా ఉలవపాడు, గిద్దలూరులో ధర్నా చేశారు. నెల్లూరు జిల్లాలోని ఎనిమిది మండలాల్లో నిరసనలు తెలిపారు. కృష్ణా జిల్లాలో ఎనిమిది మండలాల్లో ఉద్యోగులు ఆందోళనలో పాల్గొన్నారు. విశాఖ జిల్లాలోని తొమ్మిది మండలాల్లో ధర్నాలు చేసి సిడిపిఒలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

నెల్లూరు జిల్లా పాడలకూరులో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సభలో మాట్లాడుతున్న సురేష్.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పు

- నాణ్యత, నైపుణ్యం, ఉపాధి లక్ష్యం

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం ఆయన రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపి సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎర్రదొడ్డి సుధాకర్, కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జెడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలసి జగన్నాథ గట్టుపై సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్శిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అందులో భాగంగా కర్నూలు పట్టణంలో ఉన్న సిల్వర్ జూబ్లీ కళాశాలతో పాటు కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (ఫర్ మెన్)లతో సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుమారు రూ.88.50 కోట్ల అంచనాలతో ఈ యూనివర్శిటీని నిర్మించనున్నామని తెలిపారు. నాణ్యత, నైపుణ్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ.లక్షా ముప్పై వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రూ.11 వేల కోట్లతో అన్ని కళాశాలల రూపురేఖలను మార్చుతామని తెలిపారు. బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ... 25 ఏళ్ల స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నంగా సిల్వర్ జూబ్లీ కళాశాలను నాటి ప్రధానమంత్రి పివి నర్సింహారావు ప్రతిభావంత విద్యార్థులను సివిల్ సర్వీసెస్ వైపు రాణించేందుకు 1972లో ఏర్పాటు చేశారన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం జిల్లాలో నేషనల్ లా యూనివర్శిటీ జ్యుడీషియల్ అకాడమీని ఏర్పాటు చేయనున్నామన్నారు. అన్నీ అనుకూలిస్తే జిల్లాలో హైకోర్టును ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ డి శ్రీనివాసులు, సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వివి సుబ్రహ్మణ్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

1,345 మందికి కోవిడ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కోవిడ్ కేసులు తగ్గుదల కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 26,393 శ్యాంపిల్స్‌ను పరీక్షించగా, 1,345 మందికి కోవిడ్ పాజిటివ్‌గా తేలినట్లు వైద్యారోగ్యశాఖ గురువారం బులిటెన్‌లో పేర్కొంది. కరోనాతో కృష్ణా, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున నలుగురు మరణించారు. కరోనా నుంచి 6,576 మంది కోలుకోవడంతో, యాక్టివ్ కేసుల సంఖ్య 40,884కు తగ్గింది.

నీటి తీరువా ఉత్తర్వులు రద్దు చేయాలి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఆదాయం కోసం నీటి తీరువా పేరుతో రూ.650 కోట్లు వసూలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య గురువారం ప్రకటన విడుదల చేశారు. నీటి తీరువా వసూలు చేస్తే ఆ భారం కౌలురైతులపై పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే బాధల్లో ఉన్న కౌలురైతులపై భారాలు పడకుండా నీటి తీరువాను రద్దు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నీటి తీరువాను పంటల వారీ 2013-14 నుండి ఇప్పటి వరకు వసూలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల సుమారు 13 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కౌలురైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగుకోసం పెట్టుబడులు పెట్టి నష్టపోయారని తెలిపారు. తుపానులు, వరదలు, ముంపు వల్ల వరి పంట 7 లక్షల ఎకరాల్లో దెబ్బతిందని అధికారులే చెబుతున్నారని తెలిపారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, బీమా జాడ లేదని, కౌలురైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రెండు నెలల్లో 50 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం, నీటి తీరువా పేరుతో వారిపై రూ.650 కోట్ల భారాన్ని మోపడం దుర్మార్గం అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ పార్టీ టెండరు ప్రకటన
నం.టి.ఓ/26 టా 30/2021-22 తేది: 07.02.2022
శ్రీ పార్టీ శ్రీరాములు నెల్లూరు జిల్లాలో MPLADS 2020-21 క్రింద 5 రహదారి పనుల నిర్మాణము కొరకు అంచనా విలువ రూ.100.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఇ-ప్రైజ్ ఫారంలో టెండరు డాక్యుమెంట్ లభ్యత: 15.02.2022 మ.3గం. నుండి 22.02.2022 మ.3గం. వరకు, తదుపరి వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్ నెం.8555921015.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆ.యు డివిజన్, నెల్లూరు, శ్రీ పార్టీ శ్రీరాములు నెల్లూరు జిల్లా
DIPR No: 2941/CL/ADVT/1/1/2021-22

వెలువడినది
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
23వ అఖిల భారత మహాసభ
ముసాయిదా రాజకీయ తీర్మానం
హైదరాబాదులో 2022 జనవరి 7 నుండి 9 వరకు జరిగిన కేంద్ర కమిటీ సమావేశాన్ని ఆమోదించబడింది
వెల : 20/-
ప్రతులకు
ప్రజాశక్తి బుకహౌస్
దోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 0866 - 2577533, 9490099057
బ్రాంచీలు
విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెడ్‌క్వార్టర్స్ టవర్, అంధేరి -కుర్లా రోడ్, అంధేరి (తూర్పు), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, షాప్ నం.26-1, 26-15-27, ఇస్సాన్ సిటీ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524004
[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనఖాపెట్టిన/హామీచేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా అవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి:

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు. లోను ఖాతా సం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(జి)
1.	వెంకట రమణ అడ్డిదాసరి (రుణగ్రహీత) వాసవి చెపూరి (సహ-రుణగ్రహీత) లోను ఖాతా సం. LHNEL00001285943	ఫ్లాట్ నం.19, సర్వే నం.121/1సి, 122సి, 125/ఎ1 మరియు 122/బి3, నవరత్న నగర్ లేఅవుట్, గుండవరం గ్రామం, సౌత్‌గుండవరం జిపి, కొడవలూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా	రూ. 1,450,781/- (ఫిబ్రవరి 5, 2022నాటికి)	Rs. 9,00,000/- / Rs. 90,000/-	మార్చ్ 10, 2022న ఉ.11:00 గం.ల నుండి మ. 03.00 గం.ల వరకు	మార్చ్ 14, 2022న మ 02:00 గం.ల నుండి మ. 03.00 గం.ల వరకు

మా వేలం పిఆర్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://sarfaesi.auctiontiger.net/EPROC/) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. మార్చ్ 11, 2022న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి పద్ధతితో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనవి లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
బాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్స్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 1వ అంతస్తు యూనిట్ నం 5, శ్రీధర్ యొక్క కృష్ణా టవర్స్, వార్డ్ నం.26-1, 26-15-27, ఇస్సాన్ సిటీ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524004 లేదా మార్చ్ 11, 2022న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, బాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయవల్సినలో అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 1వ అంతస్తు యూనిట్ నం 5, శ్రీధర్ యొక్క కృష్ణా టవర్స్, వార్డ్ నం.26-1, 26-15-27, ఇస్సాన్ సిటీ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524004 లేదా మార్చ్ 11, 2022న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి నెల్లూరు వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ దాఖలు, 9819881654 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాలుత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..
తేది: ఫిబ్రవరి 11, 2022
ప్రదేశం: నెల్లూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

THE WATERBASE LIMITED
Regd Office : Ananthapuram Village T P Gudur Mandal, Nellore, Andhra Pradesh -524 344. Ph: 044 45661700
E-mail : investor@waterbaseindia.com | Website : www.waterbaseindia.com | CIN : L05005AP1987PLC018436
Extract of unaudited Consolidated Financial Results for the Quarter and Nine Months Ended December 31, 2021
(Rs.in Lakhs except for per share data)

S. No	Particulars	Quarter ended			Nine Months ended		Year ended
		Dec 31, 2021	Sep 30, 2021	Dec 31, 2020	Dec 31, 2021	Dec 31, 2020	Mar 31, 2021
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total Income	5,961.94	7,577.52	3,665.30	26,213.47	16,803.40	21,416.77
2	Net profit before Tax and exceptional items	(195.49)	22.77	(96.58)	847.89	1,151.66	808.01
3	Net profit before Tax and after exceptional items	(195.49)	22.77	(96.58)	847.89	1,151.66	808.01
4	Net profit after tax and exceptional items	(148.54)	15.61	(68.63)	627.86	855.25	591.51
5	Total Comprehensive income (after tax)	(147.01)	23.79	(73.28)	632.44	841.28	621.18
6	*Equity share capital (Face value of Rs.10/- per equity share)*	4,142.68	4,142.68	4,142.68	4,142.68	4,142.68	4,142.68
7	Other equity						14,862.11
8	Earnings Per share (of Rs.10/- each)						
	(a) Basic	(0.36)	0.04	(0.17)	1.52	2.06	1.43
	(b) Diluted	(0.36)	0.04	(0.17)	1.52	2.06	1.43

Notes :
1 The above results were reviewed and recommended by the Audit committee and approved by the Board of Directors at their respective meetings held February 9, 2022.
2 Additional information on unaudited standalone financial results for the quarter and Nine months ended Dec 31, 2021 is as follows:

S. No	Particulars	Quarter ended			Nine Months ended		Year ended
		Dec 31, 2021	Sep 30, 2021	Dec 31, 2020	Dec 31, 2021	Dec 31, 2020	Mar 31, 2021
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total income	5,961.94	7,577.52	3,665.30	26,213.47	16,803.40	21,416.77
2	Net profit before Tax and exceptional items	(195.03)	22.79	(96.51)	848.63	1,152.27	809.48
3	Net profit before Tax and after exceptional items	(195.03)	22.79	(96.51)	848.63	1,152.27	809.48
4	Net profit after tax and exceptional items	(148.08)	15.63	(68.56)	628.60	855.86	592.98
5	Total comprehensive income	(146.55)	23.81	(73.21)	633.18	841.89	622.65

3 The above is an extract of the detailed format of consolidated and standalone financial results for the quarter and Nine months ended Dec 31, 2021 filed with Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarterly financial results are available on the website of Stock Exchange www.bseindia.com and also on the Company's website www.waterbaseindia.com.
Place : New Delhi
Date : February 9, 2022
On behalf of Board of Directors
Vikramaditya Mohan Thapar
Chairman / DIN: 00030967

HDFC BANK
We understand your world
బంగారు ఆభరణాల వేలం ప్రకటన
ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగ